సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-09-2025,సోమవారం

# టీమిండియా విజయం సాధించడంపై భారత ప్రధాని మోదీ హర్షం




.ఈ కీలక పోరులో భారత్ 3 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది

.ఈ విజయంపై దేశ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది.

. ముఖ్యంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా స్పందించారు.

.ఈ సందర్భంలో ఆయన ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆపరేషన్ తిలక్ అనే అర్థం వచ్చేలా ట్వీట్‌లో పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ,సెప్టెంబర్29:**ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా మరొకసారి తన విజయ పతాకం ఎగురవేసింది.దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన ఈ కీలక పోరులో భారత్ 3 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది.గ్రూప్ దశలోనూ,సూపర్4లోనూ పాక్‌ను ఓడించిన టీమిండియా ఫైనల్లో కూడా అదే జోరును కొనసాగించి ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ విజయంపై దేశ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా స్పందించారు.టీమిండియా ఆటగాళ్ల పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ ఆయన ట్వీట్ చేశారు.క్రీడా మైదానంలో భారత జట్టు చూపిన కట్టుదిట్టమైన ఆట, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి ఆయనను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంలో ఆయన ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆపరేషన్ తిలక్ అనే అర్థం వచ్చేలా ట్వీట్‌లో పేర్కొన్నారు.క్రీడా మైదానంలోనూ ఆపరేషన్ సిందూర్. ఫలితం మాత్రం మారలేదు. భారత్‌దే గెలుపు. మన క్రికెటర్లకు అభినందనలుఅని మోదీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియాఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ(53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో టీమిండియాకు చిరస్మరణీయమైన విజయాన్నందించాడు. 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును తిలక్ వర్మ ఆదుకున్నాడు.సంజూ శాంసన్,శివమ్ దూబే,తిలక్ వర్మ సాయంతో టీమిండియాకు విజయ తిలకం దిద్దాడు.ఈ గెలుపుతో ఆసియా కప్‌లో టీమిండియా>>2



# జీఎస్టీ, విద్యుత్ ఆదా: గత ప్రభుత్వ అసమర్థతపై సీఎం విమర్శ.

**విజయవాడ,సెప్టెంబర్29:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం టీడీపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, గ్రామ స్థాయి కార్యకర్తలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని,దీనికి సంబంధించిన 30రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు.జీఎస్టీతో ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఏపీ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని సీఎం గుర్తుచేశారు.ఈ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర లబ్ధి కలుగుతుందని వెల్లడించారు.పారిశ్రామిక,ఆటోమొబైల్,ఫార్మా వంటి కంపెనీలకు జీఎస్టీ సంస్కరణ మేలుచేస్తుందని, ద్విచక్ర వాహనాలు,కార్లు,వంటింటి వస్తువులధరలు తగ్గుతాయని వివరించారు.రోగులువాడే మందులపై కూడా జీఎస్టీ తగ్గిందని తెలిపారు. దేశీయ ఉత్పత్తులు కొనడం ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం కోరారు. ఈ ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు ఈ ప్రయోజనాలను వివరించాలని ఆయన కోరారు.విద్యుత్ రంగంలో రూ.1000 కోట్లు ఆదా గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించిన అసమర్థ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడిందని సీఎం ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత >>2

# నేటి నుంచి ఓపీ సేవలు నిలిపేస్తాం




**విజయవాడ,సెప్టెంబర్29:**ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాథమికఆరోగ్య కేంద్రాలు నేటి నుండి అవుట్‌పేషెంట్ సేవలను నిలిపివేయనున్నట్లు పీహెచ్సీ వైద్యుల సంఘం ప్రకటించింది.గ్రామీణ,పట్టణ పేదలఆరోగ్యానికి బలమైన ఆధారం అయిన ఈ శిబిద్బులో వీశి సేవలు ఆగిపోవడం వలన అనేక మందిరోగులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. వైద్యులు,సిబ్బంది సమస్యల పైప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం తెలిపింది.ఇది కేవలం మొదటి దశ మాత్రమేనని,డిమాండ్లు పరిష్కరించకపోతే దశలవారీగా అత్యవసర సేవలను కూడా ఆపివేస్తామని హెచ్చరించింది.వైద్యుల డిమాండ్లు పీహెచ్సీ వైద్యుల ప్రధాన డిమాండ్లలో ఇన్‌సర్వీస్ పీజీ కోటా పునరుద్ధరణ ఉంది.ప్రభుత్వ రంగంలో పనిచేసే వైద్యులు తమ సేవా కాలంలో ఉన్నప్పుడే పీజీ సీట్లు పొందేందుకు ఈ కోటా ఉపకరిస్తుంది.కానీ ఇది నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అనేక మంది వైద్యులు విద్యా,ఉద్యోగ పురోగతి అవకాశాలుకోల్పోయారు. అలాగేపదోన్నతులు కల్పించడం,సరైన అలవెన్సులు,ఇంక్రిమెంట్లు ఇవ్వడంవంటి అంశాలపై కూడా సంఘం దృష్టి సారించింది.వీటన్నీ నెరవేరితే వైద్యుల ఉత్సాహం పెరిగి గ్రామీణ ఆరోగ్య సేవలు మరింతబలోపేతంవారుపేర్కొంటున్నారు.

# అమరావతిలో 12 బ్యాంకుల హెడ్ ఆఫీసులు.. త్వరలో శంకుస్థాపన!

**విజయవాడ,సెప్టెంబర్29:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో బ్యాంకింగ్ సేవలను కేంద్రీకరించే దిశగా పెద్ద అడుగు వేసింది. రాజధానిలో ఒకేసారి 12 ప్రధాన బ్యాంకుల హెడ్ ఆఫీసులకు శంకుస్థాపన చేయడానికి కసరత్తు చేస్తోంది.ఇప్పటివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి 3 ఎకరాలు,ఆంధ్ర ప్రదేశ్ కోఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ కి 2 ఎకరాలు కేటాయించగా,కెనరా బ్యాంక్,ఇండియన్ బ్యాంక్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి బ్యాంకులకు 25 సెంట్ల చొప్పున భూమి కేటాయించబడింది.ఈ స్థల కేటాయింపుతో అమరావతిలో బ్యాంకింగ్ రంగానికి ఒక ప్రధాన కేంద్రం రూపుదిద్దుకోనుంది.ఆధునిక సౌకర్యాలతో 14 అంతస్తుల భవనాలుప్రతీ బ్యాంక్ కార్యాలయాన్ని 14 అంతస్తులు,లక్ష చదరపుగజాల విస్తీర్ణంలో నిర్మించేప్రణాళిక రూపొందింది.ఈ భవనాలు ఆధునిక సాంకేతికత, సౌకర్యాలతో ఉండేలా డిజైన్ చేస్తున్నారని తెలిసింది.రాష్ట్ర రాజధానిలోని ఆర్థిక, పరిపాలన కార్యకలాపాలు సమగ్రంగా జరిగేలా ప్రత్యేక ఫైనాన్షియల్ జోన్‌ను ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. భవిష్యత్‌లో ఈ కేంద్రం ద్వారా పెట్టుబడులు, రుణాల పంపిణీ, కార్పొరేట్ లావాదేవీలకు ఒకే వేదిక లభించనుంది.బ్యాంకుల ప్రస్తుత కార్యకలాపాలు–భవిష్యత్తు దిశ ప్రస్తుతం ఈ బ్యాంకులన్నీ విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. అమరావతిలో హెడ్ ఆఫీసులు స్థాపించడంతో రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవల



నిర్వహణవేగవంతం అవుతుంది.కస్టమర్ సపోర్ట్,రుణ అనుమతులు,ప్రభుత్వ పథకాల నిధుల పంపిణీ వంటి సేవలు త్వరితంగా అందుబాటులోకి రావడానికి ఇది దోహదం చేస్తుంది.ఈ విధంగా అమరావతిలో బ్యాంకింగ్ రంగం సమగ్రంగా అభివృద్ధి చెందుతూ రాజధానికి కొత్త ఆర్థిక ఉత్సాహాన్ని తెచ్చిపెట్టనుంది.



# బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల

**న్యూఢిల్లీ,సెప్టెంబర్29:**సెప్టెంబర్29న బంగారం ధరల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,17,520కి చేరింది.అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,05,210గా ఉంది.వెండి ధర కూడా పెరిగి కిలోకు రూ. 1,39,500 వద్ద కొనసాగుతోంది.నిన్నతో పోలిస్తే నేడు పసిడి ధరల్లో కొద్దిపాటి పెరుగుదల కనిపించింది.గత కొంతకాలంగా బంగారం ధరలు వరుసగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా డాలర్ విలువ పడిపోవడం,అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి వాతావరణం కొనసాగడం వలన బంగారంధరలు ఎగబాకుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఫెస్టివల్ సీజన్ కొనసాగుతున్నప్పటికీ,అధిక ధరల కారణంగా నగలు కొనుగోలు చేసే వారి సంఖ్య తగ్గిపోయిందని జువెలరీషాపులుచెబుతున్నాయి. గత సంవత్సరం తో పోలిస్తే బంగారం ధరలు దాదాపు 45 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.స్టాక్ మార్కెట్‌లో అనిశ్చితి పెరగడంతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను భద్రంగా ఉంచుకోవడానికి బంగారాన్ని ఎక్కువగా ఎంచుకుంటున్నారు.ఈ పరిస్థితుల్లో బంగారం మళ్లీ ఒక సురక్షిత పెట్టుబడి సాధనంగా మారిందని నిపుణుల అభిప్రాయం.

# స్థానిక సమరానికి అంతా రెడీ నేడు షెడ్యూల్ ఖరారు!




**హైదరాబాద్,సెప్టెంబర్29:**తెలంగాణరాష్ట్రంలోస్థానికసంస్థలఎన్నికలకు సర్వం సిద్ధమైంది.రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సోమవారం షెడ్యూల్ ఖరారు చేసే అవకాశం ఉంది.ఈ ఎన్నికల నిర్వహణకు గాను 350 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించగా,ఇప్పటికే3.08 కోట్లు విడుదలయ్యాయి.రాష్ట్రంలో మొత్తం 1,67,03,163మంది గ్రామీణఓటర్లు ఈఎన్నికల్లో పాల్గొననున్నారు.ఎన్నికల సంఘం ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.ఎన్నికల విధానం, ఖాళీలు రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలకు 3 దశల్లో, ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశికనియోజకవర్గం),జెడ్పీటీసీ (జిల్లా పరిషత్ ప్రాదేశికనియోజకవర్గం)ఎన్నికలు 2దశల్లో నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయించింది.ప్రత్యక్ష ఎన్నికలు: 12,760 గ్రామ పంచాయతీలు,1,12,534 వార్డులు,5,763 ఎంపీటీసీలు,565 జెడ్పీటీసీలు.పరోక్ష ఎన్నికలు: 565 మండల ప్రజాపరిషత్అధ్యక్షులు (ఎంపీపీలు),31జెడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలు.పార్టీల భాగస్వామ్యం:గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి.ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో11 గుర్తింపు పొందిన పార్టీలు,31 నమోదు పార్టీలు తమ గుర్తులపై పాల్గొంటాయి.పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 31,377 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.ఇందులో 8,123 సమస్యాత్మక, 8,113అతి సున్నిత,515 అత్యంత సున్నితమైన కేంద్రాలుగా గుర్తించారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు1,12,720 పోలింగ్ కేంద్రాలుఉండగా,వాటిలో 43వేలకు పైగాకేంద్రాలను సున్నితమైనవిగా గుర్తించారు.సిబ్బంది: ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 651 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు),1,98,258 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు 4,956 మంది ఆర్వోలు,1,82,781 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు.ఓటర్లు: గ్రామీణ ఓటర్లలో పురుషులు 85,36,770,మహిళలు 81,65,894, ఇతరులు 504 మంది ఉన్నారు.

# హైసెక్యూరిటీ ప్లేట్లపై ఎలాంటి గడువు లేదు




**హైదరాబాద్,సెప్టెంబర్29:**రాష్ట్రంలో పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్ఎస్ఆర్పీ) మార్చుకోవాలంటూ జరుగుతున్న ప్రచారం పై రవాణాశాఖ అధికారులు స్పష్టతనిచ్చారు.సెప్టెంబర్ 30వ తేదీలోగా ఈ ప్లేట్లు బిగించుకోకపోతే జరిమానాలు తప్పవనే వార్తల్లో నిజంలేదని,వాహనదారులు ఆందోళనచెందాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. కొన్ని రోజులుగా పాత వాహనాలకు హెచ్ఎస్ఆర్పీ ప్లేట్లు తప్పనిసరని,నిర్దేశిత గడువు(సెప్టెంబర్ 30)లోగా మార్చుకోని వారిపై ఆర్టీఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కఠినచర్యలు తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది.ఈ ప్రచారాన్ని రవాణాశా అధికారులుఖండించారు.పాత వాహనాలకు హెచ్ఎస్ఆర్పీ ప్లేట్లు బిగించేందుకు ఇప్పటివరకు ఎలాంటి గడువువిధించ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి పాత వాహనాలకు నంబర్ ప్లేట్ల మార్పు అంశం ప్రభుత్వ పరిశీలన దశలోనే ఉందని అధికారులు తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ఆదేశాలు అందలేదనిఅధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం వెలువడిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో నంబర్ ప్లేట్ల మార్పుపై వస్తున్న వదంతులను నమ్మవద్దని,ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే వరకు ఎటువంటి చర్యలు ఉండవని.అప్పటి వరకు వేచి చూడాలని రవాణా శాఖ ప్రజలకు స్పష్టం చేసింది.

# హోంవర్క్ చేయలేదని తలకిందులుగా వేలాడదీసిన ప్రిన్సిపాల్.. ఎక్కడంటే?



**హర్యానా,సెప్టెంబర్29:**విద్యార్థులు క్రమశిక్షణతో చదవాల్సిందే.చదువుతో పాటు క్రమశిక్షణ వారికి నేర్పాలి. బెత్తం వాడని తండ్రి కొడుక్కి శత్రువు అని బైబిల్ చెబుతుంది.ఇది టీచర్లకు కూడా వర్తిస్తుంది.విద్యార్థులు అల్లరిచేయకుండా,చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలంటే తప్పనిసరిగా వారిని అప్పుడప్పుడు శిక్షిస్తుండాల్సిందే.అలాగని వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లేలా ఆ శిక్ష ఉండకూడదు.పిల్లలకు కూడా ఆత్మగౌరవం అనేది ఉంటుంది.ఆ పరిధికి లోబడే వారికి పనిష్మెంట్ ఉండాలి.అలాకాకపోతే ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.హోంవర్క్ చేయలేదని వేలాడదీసిన ప్రిన్సిపల్హర్యానాలోని పానిపట్ లో ఓ ఘోరం జరిగింది.హోంవర్క్ చేయనందకు రెండవ తరగతివిద్యార్థిని తాడుతో తలకిందులుగా>>2




# సౌర విద్యుత్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

**హైదరాబాద్,సెప్టెంబర్29:** దేశంలో రెండో గ్రామం,దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది.ఈ మేరకు పౌరసంబంధాల శాఖ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నాగర్కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న కొండారెడ్డిపల్లిలో చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. రాష్ట్ర రెడ్కో ద్వారా రూ.10.53 కోట్లతో 514 ఇండ్లతో,పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది.ప్రతి ఇంటికి 3 కెడబ్ల్యూ స్థాపిత సామర్థంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు.అలాగే 60 కెడబ్ల్యూ(60) సామర్థం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు.మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థం 1,500 కెడబ్ల్యూగా ఉంది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు ఈ బిగించనున్నట్లు రెడ్కో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె.మనోహర్రెడ్డి తెలిపారు.కొండారెడ్డిపల్లిలో సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.10.53 కోట్లు కాగా, అందులో రూ.7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ నిమిత్తం కేంద్రం సబ్సిడీ కింద రూ.3.56 కోట్లు, ప్రైవేటు కంపెనీ నుండి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సి రూ4.092 కోట్లు భరించాయి. మరో రూ.2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. కాగా ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి (రోజుకు 120 యూనిట్లు) అవుతుంది. ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ను ఇంటి వినియోగానికి పోగా,మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్ కు >>2

# భారత ప్రధాని మోదీ హర్షం

>> 9వ టైటిల్‌ను సొంతం చేసుకుంది. పాకిస్థాన్‌పై ఈ టోర్నీలో వరుసగా మూడో విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. మరే బ్యాటర్ డబుల్ డిజిట్ స్కోర్ చేయలేదు .సహిబ్‌జాద ఫర్హాన్(38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీతో చెలరేగగా. ఫకార్ జమాన్(35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో46) తృటిలో అర్ధశతకాన్ని చేజార్చుకున్నాడు. మిగతా బ్యాటర్లలో సైమ్ అయుబ్(14) మినహా మరే బ్యాటర్ డబుల్ డిజిట్ స్కోర్ చేయలేదు. కుల్దీప్ యాదవ్(4/30)నాలుగు వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించగా. వరుణ్ చక్రవర్తి(2/30), అక్షర్ పటేల్(2/26), జస్ప్రీత్ బుమ్రా (2/25) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలుపొందింది. తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీకి తోడుగా. శివమ్ దూబే(22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33), సంజూ శాంసన్(21 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 24) రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో ఫహీమ్ అష్రఫ్(3/29)మూడు వికెట్లుతీయగా. షాహిన్ షా అఫ్రిది, అబ్రర్ అహ్మద్ తలో వికెట్ తీసారు.

# జీఎస్టీ, విద్యుత్ ఆదా:

>>విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టడం ద్వారా సుమారు రూ.1000 కోట్లు ఆదా చేశామని వివరించారు. ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై రూ.1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని వెల్లడించారు. "సూపర్ సిక్స్" హామీలను నెరవేర్చామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా జగన్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తూ. 11 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రావడం లేదని, ఎమ్మెల్సీలు మాత్రం సభకు వస్తున్నారని విమర్శించారు. ప్రచార కార్యాచరణ, కమిటీ ఏర్పాటు జీఎస్టీ ప్రచారానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో హెచ్‌ఆర్‌డీ మంత్రి లోకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లు ఉన్నారు. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి, వ్యవసాయం, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తారు. అక్టోబర్ 7,8 తేదీల్లో విద్యా సంస్థల్లో, అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్లలో, అక్టోబర్ 11న బిల్డింగ్ వర్కర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# సౌర విద్యుత్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

>> అనుసంధానం చేశారు. గ్రిడ్కు పంపే విద్యుత్ యూనిట్కు రూ.5.25 చొప్పున చెల్లించుటకు లబ్దిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఈ నెలలో విద్యుత్ గ్రిడ్కు గ్రామం నుండి సుమారు లక్ష యూనిట్ల విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ.5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించినట్లు పౌరసంబంధాల శాఖ వెల్లడించింది.


## హోంవర్క్ చేయలేదని తలకిందులుగా వేలాడదీసిన ప్రిన్సిపాల్.. ఎక్కడంటే?

>> కిటికీకి వేలాడదీసి కొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నపిల్లలను సైతం దారుణంగా చెంపదెబ్బలు కొట్టిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ దారుణాలన్నీ ప్రిన్సిల్ డ్రైవర్ చేయడంతో ఈ ఉదంతం మరింత పెరిగింది. ఏడేళ్ల బాలుడు ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. అయితే తాను ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేసుకుని రాలేదని పాఠశాల ప్రిన్సిపల్ మందలించాడు. అతనికి పనిష్మెంట్ ఇవ్వాలని తన డ్రైవర్ అజయ్కు సూచించాడు. దీంతో ఆ బాలుడిని శిక్షించేందుకు అజయ్ పైఅంతస్తులోని గదికి తీసుకెళ్లి, తాళ్లతో కట్టి, కిటికీ నుండి తలకిందులుగా వేలాడదీశాడు. అంతటితో ఆగక చెంపదెబ్బలు కొట్టాడు. అయితే ఇదంతా తన స్నేహితులకు వీడియో కాల్ చేసి బాలుడు వివరించడంతో తల్లిదండ్రులు వెంటనే స్కూలుకు వెళ్లి ఆరాతీయగా ఈ బాగోతం బయటపడింది. ఈ ప్రిన్సిపల్ క్రమశిక్షణే వేరు ప్రిన్సిపల్ తాను చెప్పిన మాట వినకపోతే విద్యార్థులతో టాయిలెట్లను క్లీన్ చేయించడం, బహిరంగంగా చెంపదెబ్బలు కొట్టడం లాంటి పనులు చేస్తుంటారని తెలిసింది. పైగా తన ప్రవర్తన సరైందేనని విద్యార్థుల తల్లిదండ్రులకు దురుసుగా సమాధానం ఇస్తుంటారు. ఈ వ్యవహారం పోలీసులకు తెలియడంతో ప్రిన్సిపల్, డ్రైవర్ అజయ్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# 30న అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 26వ స్నాతకోత్సవం

>> ప్రేమావత్లకు గౌరవ డాక్టరేట్లు ఇవ్వనున్నట్టు ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. డిగ్రీలో 35, పీజీలో 51బంగారు పతకాలు, ఇద్దరు ఖైదీలకు బంగారు పతకాలను ఇవ్వనున్నట్టు చెప్పారు. గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు ఎం.ఫిల్, పిహెచ్.డి పట్టాలు, ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బంగారు పతకాలు, బుక్ ప్రైజులు అందించనున్నట్లు వివరించారు. పట్టాలు అందుకోనున్న అభ్యర్థులు 26వ స్నాతకోత్సవంలో 60,288 మంది అభ్యర్థులు తమ డిగ్రీలు, డిప్లొమా సర్టిఫికెట్లు పొందనున్నారు. ఇందులో అండర్‌గ్రాడ్యుయేట్‌లో 35,346 మంది, పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లో 24,942 మంది సర్టిఫికెట్లు అందుకోనున్నారు. అదేవిధంగా, వివిధ జైళ్లలో విద్యాభ్యసించిన 203 మంది ఖైదీ అభ్యర్థులు కూడా డిగ్రీలు, పట్టాలు పొందనున్నారు.

# అమీబాతో కేరళలో 20 మంది మృతి



**చెన్నై, సెప్టెంబర్29:** కేరళ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ వ్యాధి తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. బ్రెయిన్‌ఈటింగ్ అమీబ్గా పిలుస్తున్న నాగ్లేరియా ఫౌలెరీ కారణంగా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం) వ్యాధి కేరళను వణికిస్తోంది. 2025లో ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 69 కేసులు నమోదు అయ్యాయి. వీటిలో 20 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధికి గురైనవారిలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం గమనార్హం. ఈ అమీబా వెచ్చని, నిల్వ ఉన్న మంచినీటిలో నివసిస్తుంది. ముఖ్యంగా చెరువులు, నదులు, సరైన క్లోరినేషన్ లేని స్విమ్మింగ్ పూల్స్‌లో ఇది ఎక్కువగా ఉంటుంది. ఈ అమీబా కలుషితమైన నీటిలో స్నానం చేయడం లేదా ఈత కొట్టడం ద్వారా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుండి మెదడుకు చేరుకుని, మెదడు కణజాలాన్ని వేగంగా నాశనం చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన మెదడు వాపుకు దారితీస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభంలో సాధారణ జ్వరం లేదా మెదడువాపు వ్యాధిని పోలి ఉంటాయి. వాటిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు, మెడ పట్టేయడం, మూర్ఛ వంటివి ఉంటాయి. వ్యాధి ముదిరే కొద్దీ, స్పృహ కోల్పోవడం, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈత కొట్టకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్య శాఖ సూచించింది ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మరణాల రేటు 97 శాతం కాగా, కేరళలో మెరుగైన నిర్ధారణ, చికిత్స వల్ల మరణాల రేటు 24 శాతంగా ఉంది. కేసుల పెరుగుదల నేపథ్యంలో, కేరళ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్‌ను ప్రకటించింది. ప్రతి ఎన్సెఫాలిటిస్ కేసును నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల అమీబా కేసులను త్వరగా గుర్తించడం సాధ్యమైంది. ప్రజలు కలుషిత నీటిలో స్నానం చేయకుండా, ఈత కొట్టకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్య శాఖ సూచించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యాప్తిపై నిఘా పెట్టింది. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) సహాయంతో చర్యలు తీసుకుంటోంది. ఈ వ్యాధి విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# అరకు కాఫీకి అంతర్జాతీయ అవార్డు




**విజయవాడ, సెప్టెంబర్29:** అరకు కాఫీకి ఛేంజ్మేకర్ ఆఫ్ ది ఇయర్ఖీ అవార్డు లభించింది. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఇచ్చే అవార్డు, అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు పట్ల సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన "ఎక్స్" వేదికగా పోస్టు చేశారు. అరకు వ్యాలీ కాఫీ మరో ఘనత సాధించిందని పేర్కొన్నారు."ఛేంజ్మేకర్ ఆఫ్ ది ఇయర్థ్ అవార్డు లభించడం శుభపరిణామం అని చెప్పారు. ఫైనాన్షియల్ ట్రాన్స్ ఫర్మేషన్ విభాగంలో ఇది దక్కిందని పేర్కొన్నారు. గిరిజన రైతుల కృషితో బలమైన సామాజిక స్థానం సాధ్యమైందన్నారు. అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు అవిశ్రాంతంగా, అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు స్థిరమైన ఆదాయాలను పొందుతున్నారని చెప్పుకొ చ్చారు. ప్రపంచ స్థాయి గుర్తింపును సాధించారని కొనియాడారు.

# మూల నక్షత్రం: దుర్గమ్మకు సీఎం చంద్రబాబు పట్టు వస్త్రసాలు సమర్పణ.

**విజయవాడ, సెప్టెంబర్29:** దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీకనక దుర్గమ్మ జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజున సరస్వతి దేవి అలంకారంలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారి కోసం పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, దుర్గగుడి ఈఓ శీనా నాయక్‌తో కలిసి ఆయన ఆదివారం మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు. గడిచిన నాలుగు రోజుల నుంచి ప్రతిరోజు లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఈరోజు (సోమవారం) రెండు లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని ఈఓ శీనా నాయక్ తెలిపారు. దర్శన వేళలు, అదనపు ఏర్పాట్లు మూల నక్షత్రం రోజున దర్శనం కోసం ఈరోజు (ఆదివారం) రాత్రి 9 గంటల వరకే భక్తులను క్యూ లైన్‌లోకి అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. రాత్రి 11 గంటల తర్వాత క్యూలైన్‌లో నిలబడే భక్తులు రేపు ఉదయం సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటారు. పెరిగిన భక్తుల రద్దీ నేపథ్యంలో అదనంగా ఏపీఎస్‌పీ ప్లాటూన్‌లను రప్పిస్తున్నామని, రోప్ పార్టీలు అందుబాటులో ఉంచుతున్నామని సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. మొత్తం భక్తులలో వీఐపీల సంఖ్య రెండు శాతం మాత్రమేనని, సోమవారం వీఐపీ పాసులు జారీ చేయడం లేదని చెప్పారు. అలాగే, భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా రేపు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఈ రద్దీకి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం, విజయవాడ ఉత్సవ్ వంటి



కార్యక్రమాలు కూడా కారణం కావచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా నదికి హెచ్చరిక, సీఎం పటువస్త్రాలు సమర్పిస్తారని ఈఓ శీనా నాయక్ తెలిపారు. కుంకుమార్చన, శ్రీ చక్ర నవార్చన వంటి ప్రత్యేక పూజలు చేయించుకునేవారి కోసం భవాని ఘాట్, గాంధీ మ్యూజియం నుంచి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని, ఉదయం 7 నుంచి 8 మధ్య ఆ వాహనాలలోనే దేవస్థానానికి రావాలని కోరారు. భక్తులకు కోరినన్ని లడ్డూలు అందుబాటులో ఉన్నాయని ఆయన హామీ ఇచ్చారు.

# చత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ ముగ్గురు మావోయిస్టులు మృతి



**ఛత్తీస్‌గఢ్, సెప్టెంబర్29:** ఛత్తీస్‌గఢ్ లోని కాంకేర్ జిల్లాలో ఆదివారం భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్యభారీఎన్ కౌంటర్‌జరిగింది. ఈఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులను ఏరివేయడమే లక్ష్యంగా కాంకేర్, గరియాబంద్ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాల రాకను గుర్తించిన నక్సలైట్లు వారిపైకి కాల్పులు జరపగా, భద్రతా దళాలు వెంటనే అప్రమత్తమై ఎదురుకాల్పులు ప్రారంభించాయి. ఇరువర్గాల మధ్య గంటలపాటు కాల్పులు కొనసాగాయి. రివార్డులు, స్వాధీనం చేసుకున్న ఆయుధాలు మృతి చెందిన ముగ్గురు మావోయిస్టులపై మొత్తం రూ.14 లక్షల రివార్డు ఉన్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. మృతుల్లో ఒక మహిళ కూడా ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన వారి వివరాలు:సర్వాన్ మడ్కంసా: రూ.8 లక్షల రివార్డు, మావోయిస్టు కోఆర్డినేషన్ ఏరియా కమిటీ కార్యదర్శి. రాజేష్ అలియాస్ రాకేష్ హేమ్లా: రూ.5 లక్షల రివార్డు, నగరి ఏరియా కమిటీ గోబ్రా కమాండర్. బసంతి కుంజమ్: రూ.1 లక్ష రివార్డు. మావోయిజం అంతరించిపోతుంది: ఐజీ సుందర్‌రాజ్ కాల్పుల ఘటనపై బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ స్పందించారు. మావోయిజం అంతరించిపోయే దశలో ఉందనే వాస్తవాన్ని మావోయిస్టు కార్యకర్తలు అంగీకరించాలని ఆయన అన్నారు. భద్రతా దళాలు మావోయిస్టుల ఏరివేతను మరింత ముమ్మరం చేశాయని ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో మాదే గెలుపు



**హైదరాబాద్, సెప్టెంబర్29:** తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా బీఆర్‌ఎస్ పార్టీదే గెలుపని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు తమ పార్టీ పూర్తి సన్నద్ధతతో ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు బాకీ పడిందని, వారి మోసాన్ని ప్రజల ముందు ఉంచేందుకే తాము "బాకీ కార్డులు" తీసుకొచ్చామని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై కేటీఆర్ విమర్శలు ఈరోజు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డుల పేరుతో కాంగ్రెస్ ప్రజలను గారడీ చేసిందని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించిందని, కాంగ్రెస్ చెప్పిన అభయహస్తం కాస్తా భస్మాసుర హస్తంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మోసాన్ని ప్రజలకు గుర్తు చేసేందుకే తమ పార్టీ "బాకీ కార్డుల్ను" తెరపైకి తెచ్చిందని వివరించారు. సీఎంపై వ్యంగ్య విమర్శలు, ప్రజాభిప్రాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోవడం మానేసి, కొత్త నగరాన్ని నిర్మిస్తానంటూ ఆయన పోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనపై గ్రామాల్లోని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో విజయం ఖాయం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ ఎన్నికలు ఎదురైనా బీఆర్‌ఎస్ విజయం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, ఘన విజయాన్ని సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ప్రకాశం బ్యారేజి వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

**విజయవాడ, సెప్టెంబర్27:** ప్రకాశం బ్యారేజి వరద ఉధృతి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇక్కడ ఇన్నే, ఔట్లో 6.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో 69 గేట్లు ఎత్తినీటిని విడుదల చేస్తున్నారు. లంక గ్రామాల ప్రజలను జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. ప్రకాశం బ్యారేజి నుంచి కృష్ణానదికి భారీగా వరద వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కృష్ణానదికి వరదల దృష్ట్యా మండలాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు. కొల్లూరు మండల కంట్రోల్ రూం నంబర్ 7794894544, భట్టిప్రోలు మండలం కంట్రోల్ రూం నెంబరు 8179886399గా గమనించి పరిస్థితులు వివరించి రక్షణ పొందవచ్చునని అధికారులు వివరించారు. దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువ సెల్ఫీ దిగడం. ఘాట్ దాటి రావడం సరికాదని, ప్రాణాంతకమని అధికారులు హెచ్చరిస్తున్నారు. కృష్ణా నదిలో బోట్లు విహారాన్ని నిషేదించారు. ప్రత్యేకంగా గోదావరి నదికి ఈసారి పెద్ద మొత్తంలో వరద నీరు చేరుతుందని తిశిళీదిలీతి వెల్లడించింది. భద్రాచలం వద్ద నీటి మట్టం ఇప్పటికే 44.9 అడుగులకు చేరిందని, ఇది సాధారణ స్థాయికి మించి ఉందని పేర్కొంది. ఈ జలమట్టం కొనసాగితే తక్కువ ఎత్తున్న గ్రామాలకు వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద నీరు పెరిగే కొద్దీ గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హెచ్చరిక స్థాయికి జలమట్టం చేరువలో ఉందని, అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# బంగ్లాదేశ్ లో హింసాకాండ.. బాలికపై సామూహిక అత్యాచారమే కారణమా



**బంగ్లాదేశ్‌సెప్టెంబర్29:** నేరాలు. హింసలతో బంగ్లాదేశ్ మళ్లీ అట్టుడుకుతున్నది. యువత రోడ్డుపై వచ్చి హింసాత్మక ఘటనతో ఏకంగా ఆదేశ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్లో తలదాల్చుకుంటున్నది. తాత్కాలిక ప్రధానిగా ముహమ్మద్ యునస్ ఉన్నారు. తాజాగా మరోసారి బంగ్లాదేశ్ లో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఓ గిరిజన బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం స్థానికంగా జతుల మధ్య చిచ్చు రాజేసింది. ఆదివాసీ తెగలకు, వలస వచ్చిన బెంగాలీ వర్గాలకు మధ్య చెలరేగిన తీవ్ర ఘర్షణల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, సైనికులు, పోలీసులు సహా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. భారీగా భద్రతా బలగాలను మోహరించినా, హింస అదుపులోకి రాకపోవడంతో ఆగ్నేయ బంగ్లాదేశ్ లోని పలు ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. అత్యాచారానికి గురైన బాలిక భారత్ మయన్మార్ సరిహద్దుల సమీపంలోని చిట్టగాంగ్ కొండ ప్రాంతమైన ఖగ్రాచారి జిల్లాలో మంగళవారం ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ గిరిజన బాలిక ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా సామూహిక అత్యాచారానికి గురైంది. అర్ధరాత్రి సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. శనివారం నుంచి నిరసనలు ఉధృతం చేసి, టైర్లు కాల్చి, చెట్లను అడ్డంగా వేసి రహదారులను దిగ్బంధం చేశాయి. దీంతో ఆదివారం నాటికి ఈ ఆందోళనలు హింసాత్మక ఘర్షణలుగా మారాయి. ఇళ్లకు నిప్పు పెట్టిన దుండగులు ఖగ్రాచారి జిల్లా కేంద్రంలో మొదలైన అల్లర్లు క్రమంగా ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. ఇరువర్గాల వారు ఒకరి వ్యాపార సముదాయాలపై, ఇళ్లపై మరొకరు దాడులు చేసుకుంటూ నిప్పు పెట్టారు. దీంతో జిల్లా కేంద్రానికి సమీపంలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ అహ్సాన్ హబీబ్ మీడియాకు చెప్పారు. ఈ ఘర్షణలో 13మంది సైనికులు, ముగ్గురు పోలీసులు కూడా గాయపడినట్లు హోంమంత్రిత్వ శాఖ ప్రకటించింది. జిల్లా యంత్రాంగం 144 సెక్షన్ ను విధించింది. సైన్యం, సరిహద్దు భద్రతాదళం, పోలీసులు గస్తీ కాస్తున్నారు. బాలికపై అత్యాచారం కేసులో సైన్యం సాయంతో ఓ బెంగాలీ యువకుడిని అరెస్టు చేశారు.



# రైట్స్ లాక్ కోసం రాజా సాబ్ ట్రైలర్ ముందస్తు విడుదల




**టాలీవుడ్, సెప్టెంబర్29:** ట్రైలర్ విడుదలకు కారణం–సినీ పరిశ్రమకు ఆల్ర్మ్ ఈ రోజుల్లో ఫిల్మ్ బిజినెస్ అంతగా లాభదాయకంగా లేనందున ప్రత్యామ్నాయ వినోద మార్గాల పెరుగుదల పెద్ద ప్రభావం చూపుతోంది. అయితే పెద్ద స్టార్ హీరోల సినిమాలు ఈ ట్రెండ్‌కి ప్రతిఘటనగా ఉంటాయని అనుకునే ధోరణి ఉంది. కానీ ఈ అభిప్రాయాన్ని పూర్తిగా నిలబెట్టడం లేదని సూచిస్తుంది. ట్రైలర్ విడుదల పునఃప్రసంగం సినిమా విడుదలకు నాలుగు నెలల ముందు ట్రైలర్ విడుదలకు రెడీ అవుతోంది. విశ్వసనీయ వర్గాల ప్రకారం, దీని ప్రధాన కారణం రైట్స్ ను సురక్షితంగా చేయడమే. ఇప్పటివరకూ ఈ సినిమా వీగిగి రైట్స్ లాక్ కాలేదు. అంటే అంచనావిషయంగా గోల్ అంచనాలు తీరలేదా లేక కార్యక్రియల ప్రశ్నలు లేవా అనేది స్పష్టత కావాల్సి ఉంది. ఈ కారణంగా, ఇప్పటి ట్రైలర్ తో పాటు, జనవరిలో చివరి ట్రైలర్ కూడా విడుదల చేయాలని యోచిస్తున్నారు. చిన్న మరియు మధ్యస్థాయి సినిమాలకు పాఠంచిన్న బడ్జెట్ లో సినిమాలు రూపొందించడం చాలా ముఖ్యం. సమర్థవంతమైన ప్రమోషన్స్:సినిమా రూ.2 కోట్లు బడ్జెట్, రూ.1.5 కోట్లు ప్రమోషన్ తో రూపొందించబడింది. ఫలితంగా, మంచి కలెక్షన్స్ తో విజయం సాధించింది. కంటెంట్ ఆధారిత ఆకర్షణ: మంచి కథ, ప్రేక్షకుల అనుసంధానం ముఖ్యంగా ఉంటుంది. వంటి సినిమాలను కూడా కిరణ్ అబ్బవరం శ్రద్ధగా ప్రమోట్ చేస్తున్నారు, చిన్న బడ్జెట్ తో సినిమాను మార్కెట్ లో తీసుకువచ్చి. పెద్ద స్టార్ సినిమాలకు పాఠంపెద్ద హీరోల సినిమాలు కూడా అన్ని విషయాలను తనిఖీచేసి, జాగ్రత్తగా ముందుకు వెళ్ళకపోతే సక్సెస్ అందించడంకష్టంగాఉంటుంది. ఆదివారం నాడు ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రభాస్ ఈ పెద్ద వార్తను పంచుకున్నారు, ఒక కొత్త పోస్టర్‌లో తాను మరియు సంజయ్ దత్‌లను చూపించారు. నటుడు దర్శకుడు మారుతి, సంజయ్ దత్ మరియు నిర్మాణ బృందాన్ని ట్యాగ్ చేసి, "సెప్టెంబర్ 29న ట్రైలర్ ప్రపంచంలోకి ప్రవేశించండి" అని రాశారు. ఈ ట్రైలర్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ మరియు శ్రీ (గతంలో ట్విట్టర్) వంటి ప్రముఖ సోషల్ మీడియా సైట్‌లలో ప్రారంభమవుతుంది, అయితే ఖచ్చితమైన లాంచ్ సమయం ఇంకా నిర్ధారించబడలేదు.

